# రెక్కల చప్పుడు

కోలపల్లి ఈశ్వరరావు, యం.ఐ.కిషన్.

ఎనాముందు వరసగా ఆరుగురు అమ్మాయిలు.

అందరూ అమ్మాయిలేనా అంటే, ఏమో చెప్పలేం, కొందరు ప్రౌఢలు కూడా కావచ్చు. కాని అందరూ అమ్మాయిల్లాగే ఉన్నారు అలంకరణను బట్టి.

కన్నుగీటుతూ ఒకతె...

పైట జారుస్తూ ఒకతే...

నిత్య తాంబూల సేవనం వల్ల గారపట్టిన పళ్ళుబైటికి కనిపించేలా అదోలా గమ్మత్తుగా నవ్వుతూ ఒకతె.

తొడ మీద గోక్కుంటున్న నెపంతో మినీ స్కర్ట్‌ను పైకి లేపుతూ చిలిపిగా చూస్తూ ఒకతె...

ఒకటి మరీ పచ్చిగా... ఏకంగా...

నేను వాళ్ళలో ఏ ఒక్కర్తె కేసి కూడా ఓ అరనిముషం కన్నా ఎక్కువసేపు చూడలేకపోయాను.

"నచ్చలేదా ఎవ్వరూ?" కనకరత్నం ప్రశ్న. కనకరత్నం ఆ కంపెనీ ఓనరు. ఇంతవివరంగా వ్రాశాక మళ్ళీ ప్రత్యేకించి అది ఏ కంపెనీయో చెప్పాల్సిన అవసరం లేదనుకుంటాను.

ఆమె నన్ను ఏకవచనంతో సంభోదించినందుకు చివుక్కుమనిపించింది. కాని నాకు తెలుసు అక్కడ మర్యాదకీ, మన్ననకీ అంతగా తావుండదని.

నేను డబ్బు తియ్యటానికి జేబులో చెయ్యి పెడుతుంటే నువ్వు పదిహేను రోజుల్నుండనుకుంటా వస్తున్నావు మా కంపెనీకి. అంతకుముందెక్కడి కెళ్తుం దేవాడివి? అయినా ప్రతిసారీ దాన్నే అడుగుతావే? ఇంకెవరూ నీ కళ్ళకి ఆడాళ్ళలా కనబడరా?" అందామె.

నాకు జవాబు చెప్పడం అంతగా అవసరం అనిపించ లేదు. చిన్నగా నవ్వేసి ఊరుకున్నాను. కనకరత్నం బూతులు వాడకుండా కాస్త మృదువైనభాషే ఉపయోగించడంవల్ల ఆమె కొద్దో గొప్పో చదువుకున్నదే అయ్యుం డాలనిపించింది. ఆమెచేతికో యాభై అందించి "రేపొస్తా" అనేసి వెనుదిరిగాను.

* * *

మర్నాడు నేను కనకరత్నం కంపెనీలో కాలు పెట్టగా

ఓ పది నిముషాల్లో నేను కనకరత్నం కంపెనీలో ఉన్నాను. నా అదృష్ట వశాత్తూ వినయ ఖాళీగానే ఉంది. "ఫుల్‌నైటే గా?" అనడిగింది కనకరత్నం నేను వినయ కావాలని అడగ్గానే. అవునన్నట్టు తలూపి డబ్బందించాను.

"నాకు వినయ... అదే... తెల్లగా పొడుగ్గా ఉంటుం దే... ఆ అమ్మాయే కావాలి!"

"మరామాట ముందే చెప్పొచ్చుగా?" అని ఆ అమ్మాయిల కేసి తిరిగి వాళ్ళను వెళ్ళమన్నట్లుగా సైగచేసింది కనకరత్నం.

"దాన్లోనేముందో అంతోటి బంగారం" వెళ్తున్న ఆ అమ్మాయిల్లో ఎవతో గొణుక్కుంటూ వెళ్ళింది. ఇంకెవలో కిసుక్కున నవ్వింది.

"వినయ లేదు పాసెంజర్‌తో ఉంది" ఇంక వెళ్ళొచ్చన్నట్లుగా చూసింది కనకరత్నం.

"ఫర్వాలేదు కాసేపుంటాను" అన్నాను బిడియంగా నే.

"ఫుల్‌నైట్‌కి బుక్కయింది... నీక్కావాలంటే... అడ్వాన్సిచ్చెళ్ళు... రేపు రాత్రికి దాన్ని నీ కోసం అట్టే పెడతాను" అంది కనకరత్నం.

నే నీదే ఆలస్యం అన్నట్టుగా నన్నో గదిలోకి పంపించిందామె.

వినయ.

నన్ను చూస్తూనే మృదువుగా నవ్వి "నిన్న రాలేదేం?" అంది.

"వచ్చేసరికి కాస్తలేటయింది. అప్పటికే నువ్వు బుక్కయిపోయి వున్నావు! బాధను వ్యక్తంచేస్తూ తలదించుకుంది వినయ. "సారీ" అంది చిన్నగా.

"భలే దానివే... ఇందులో సారీ చెప్పాల్సిందేముంది?" ఆమె భుజాల మీద చేతులు వేస్తూ ఆమెను స్టూల్ దగ్గరికి నడిపించాను. ఆమె ఒక్కొక్కటిగా తన ఒంటిమీది ఉడుపులన్నీ విప్పేస్తుంటే నేను మంచం మీద కూర్చున్నాను. ఆమె పూర్తిగా వివస్త్రగా మారేవర కూ. ట్యూబ్‌లైట్ వెలుతుర్లో ఒంటిమీద నూలుపోగైనా లేని ఆమె పాలరాతి శిల్పంలా ఉంది.

రెండుచేతుల్నీ వెనక్కి విరిచి మెడపై ఉంచుకుందామె. వక్షోజాలు ముందుకు పొంగాయి పసిడి కొండల్లా.

కుడికాలును పైకి మడిచింది మర్మస్థానం కనిపించకుండేలా ఎడమకాలిని అలాగే వదిలేసింది కొద్దిగా వంపు తిప్పి.

"ఎక్సలెంట్." అన్నాను ఆమెలోని అణువణువునూ పరిశీలనగా చూస్తూ. ఆమె కళ్ళు కొద్దిగా క్రిందకు వాల్చి మైకంగా, తమకంగా చూసింది.

"ఇంక ప్రారంభిద్దామా?" అన్నాను లేచి నిలబడుతూ.

"సరే" అన్న సమాధానాన్ని కళ్ళతోనే చెప్పిందామె.

* * *

రెల్టిగ్రాం చూడగానే నా కాళ్ళూ చేతులూ ఆనందంతో కంపించాయి. నేను పడ్డ శ్రమ వృథా కాలేదు. నా కృషి ఫలించింది!!

ఈ విజయం... ఈ విజయం నాదే అయినా... దానికి మూలకారకురాలు ముమ్మాటికీ వినయే!!

నాకింత ఘనవిజయాన్ని తెచ్చిపెట్టిన వినయకి ఆ అభాగ్యురాలికి నేనేమిచ్చి తన రుణం తీర్చుకోగలను?

నా ఆనందాన్ని ముందుగా వినయతోనే పంచుకోవాలనిపించింది. చటుక్కున లేచి హ్యాంగర్‌కి వేళ్ళాడుతున్న ప్యాంటూ, షర్టూ అందుకున్నాను.

ఓ పది నిముషాల్లో నేను కనకరత్నం కంపెనీలో ఉన్నాను. నా అదృష్ట వశాత్తూ వినయ ఖాళీగానే ఉంది.

"ఫుల్‌నైటేగా?" అనడిగింది కనకరత్నం నేను వినయ కావాలని అడగ్గానే. అవునన్నట్టు తలూపి డబ్బందించాను.

మరో అయిదు నిమిషాల్లో నేనూ వినయ ఓ గదిలో.

"నా కృషి ఫలించింది వినయా" అన్నాను నేను తలుపులు మూశాక. 'అలాగా? అందామె అతి మామూలుగా. చివుక్కుమనిపించింది నాకు. కాని అంతలోనే సరిపెట్టుకొన్నాను. అవునుమరి ఆ విషయంలో ఆమెకు అంతకన్నా ఆసక్తి ఎందుకుంటుంది? ఎందుకుం డాలి? ఆమె ఒకమామూలు వేశ్య! ఆమెను మంచం దగ్గరకు నడిపించుకువెళ్ళాను.

ఇద్దరం కూర్చున్నాక అన్నాను "నేను సాధించింది మామూలు విజయం కాదు వినయా! జాతీయస్థాయిలో జరిగిన చిత్రకళా ప్రదర్శనలో నా చిత్రం నీ బొమ్మ-ప్రథమ బహుమతి గెలుచుకుంది. బహుమతి మొత్తం తక్కువేం కాదు. యాభైవేలు!.."

వినయ కళ్ళు ఆల్చిప్పల్లా విచ్చుకున్నాయి.

"అమ్మ బాబోయ్ అంత డబ్బే..." అంది గుండెలమీద చెయ్యివేసుకుంటూ మీరు నా బొమ్మ గియ్యటానికి అంతడబ్బు తగలేసి రోజూ నా దగ్గరి కొస్తుంటే మీకు పిచ్చో ఛాదస్తమో అనుకున్నాను... మొత్తానికి గట్టివారే!" నేను నవ్వేసి ఊరుకున్నాను

నేను లేచి నిలబడుతుంటే "ఎక్కడికి! అప్పుడే వెళ్ళిపోతున్నారు? అవునులెండి ఇంక నాతో మీకు పనేముంది?" అంది పిసరంత నిష్ఠూరం ధ్వనింపచేస్తూ

"ఓ అరగంటలో మళ్ళీ వస్తాను" అంటూ



బయటకు వెళ్ళాను.

"ఏం వచ్చావేం?" అంది కనకరత్నం నాకేసి ఆశ్చర్యంగా చూస్తూ!

నేనెందుకొచ్చానో చెప్పేక కనకరత్నం పొందిన ఆశ్చర్యం ఇంతా అంతా కాదు.

"అదెందుకయ్యా నీకు బజారుముండ! కుర్రాడివి ఆవేశంలో ఏదో తొందరపడుతున్నావ్. బాగా ఆలోచించుకో" అందామె హితాభిలాషిలా.

"నేను అన్నీ ఆలోచించుకునే అడుగుతున్నాను. వినయను ఈ చెరనుండి బయటకు తీయాలనుకుంటున్నాను. ఆమెను వదిలేయడానికి ఎంత తీసుకుంటావో చెప్పు" అన్నాను పొడిగా.

దరిమిలా ఓ పావుగంటసేపు బేరసారాలు జరిగాయి మా ఇద్దరి మధ్య. చివరికి ఐదువేల రూపాయలిస్తే వినయని నా కొదిలేయటానికి అంగీకరించిందామె.

నేను తిరిగి వినయ ఉన్న గదిలోకి వెళ్ళి ఆమెకీ విషయం చెప్పాను.

అప్పుడామె నాకేసి చూసిన చూపులో దాన్ని ఆనందం అనాలా? విస్మయం అనాలా? కృతజ్ఞత అనాలా? ఏమో నాకే తెలియదు. మైనపుముద్దలా నా పాదాల మీద కుప్పలా కూలిపోయిందామె.

"ఛఛ... ఏమిటీ పిచ్చి పని... లే... లే... లే..."

ఆమెను లేపి కన్నీరు తుడిచాను. ఆమె ఏదో చెప్పబోయింది కాని అంతలోనే మూగపోయింది. నేనామె నుదుటి మీద సున్నితంగా చుంబించి వదిలిపెట్టాను. రేపట్నుంచి నువ్వు స్వేచ్ఛా విహంగానివి వినయ! ఈ పంజరంలో నువ్వింక బందీవి కావు. రేపు ఆ కనకరత్నం మొహాన్న ఆ అయిదువేలు కొట్టి నిన్ను తీసుకువెళ్తాను. నీ బ్రతుకు తెరువు కోసం నీకో పాతికవేలు ఇస్తాను. దాంతో గౌరవప్రదమైన జీవితం ప్రారంభించు. నువ్వు! బాగా స్థిరపడేవరకూ నీకు నా సలహా సహకారాలు ఎప్పుడూ వుంటాయి" అని నేనంటుంటే మళ్ళీ నా పాదాలమీదకు ఒరగబోయిందామె.

నేనామెను వారించాను. ఆమె నాగుండెమీద తలవాల్చి వెక్కి వెక్కి ఏడుస్తుంటే నాలో తృప్తి! దానికి అవధులున్నాయో లేదో నాకే తెలియదు!!

ఒక మంచి పనిచేసినప్పుడు మనిషికి అంత తృప్తిగా అనిపిస్తుందని నా జీవితంలో అదే తొలిసారిగా తెలుసుకున్నాను. నాకు "నేను అవివాహితుణ్ణే అయ్యుంటే ఎంత బావుండేది?" అని కూడా అనిపించిందో క్షణం.

*